నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,28 మార్చి 2025


## పుష్కర ఎత్తిపోతల పథకం తాళ్లూరు లిఫ్టుకు మరమతులకై
## చంద్రబాబుకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు పనులపై సమీక్షా సమావేశం నిర్వహించేందుకు పోలవరం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి పుష్కర ఎత్తిపోతల పథకం అంతర్భాగం తాళ్లూరు లిఫ్ట్ పిఎస్‌సి పైప్‌లైన్లు పూర్తిగా పాడైపోవడంతో వాటి స్థానంలో ఎమ్మెస్(ఐరన్ పైపులు) పైప్‌లైన్ శాంక్షన్ చేయమని వినతిపత్రం అందజేసిన జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ఈసందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో పుష్కర ఎత్తిపోతల పథకంలో పోలవరం కాలువ 45 కిలోమీటర్ల నుండి 195 కిలోమీటర్ వద్ద గల తాళ్లూరు లిఫ్ట్ సంబంధించిన పిఎస్‌సి (సిమెంట్) పైప్ లైను పూర్తిగా పాడైపోవడం వల్ల గత సీజన్‌లో 31000 ఎకరాలకు సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారు. ఈ లిఫ్టు యొక్క పైప్ లైన్ కు ఎమ్మెస్(ఐరన్ పైపు) పైప్‌లైన్ వేయుటకు ఇరిగేషన్ అధికారులు 52 కోట్లు

- తరువాయి 2లో..

# సూర్యలంక బీచ్‌కు మహర్ధశ



- కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం
- ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ క్రింద అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ.172.34 కోట్లు విడుదల
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో చొరవతో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి రూ.269.86 కోట్లు నిధులు
- త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామని తెలిపిన మంత్రి దుర్గేష్
- నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్
- పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్

**ఉమ్మడి గోదావరిజిల్లాలో సూర్యబ్యూరో :**

పర్యాటకాంధ్ర ప్రదేశ్‌కు కృషి చేస్తోన్న పర్యాటకశాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటకశాఖ అధికారులను మంత్రిదుర్గేష్ అభినందించారు.రాష్ట్రంలోని బాపట్లజిల్లాలో ఉన్న సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద రూ.97.52 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం లభించిందని మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. త్వరలోనే సూర్యలంక ప్రాజెక్టు పట్టాలెక్కనుందని, సరికొత్త హంగులతో పర్యాటకులకు దర్శనమివ్వ బోతుందని మంత్రిదుర్గేష్ పేర్కొన్నారు.ప్రధానంగా సూర్యలంక బీచ్‌లో మౌలిక వసతుల కల్పన,బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచే అంశంపై దృష్టిసారించి అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే విధంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నిధుల వినియోగం విషయానికి వస్తే రూ.15.43 కోట్లతో సూర్యలంక బీచ్‌లో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతి కల్పన,రూ.4.37కోట్లతో షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధి,రూ. 7.76 కోట్లతోస్థిరమైన పర్యాటకాభివృద్ధి,పర్యాటకుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, రూ.11.69కోట్లతో కెనాల్ ఎక్స్‌పీరియన్స్ డెవలప్‌మెంట్, రూ.19.36కోట్లతో సూర్యలంక ఎక్స్ పీరియన్స్ జోన్,రూ.18 కోట్లతో ఇతర మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు. అనంతరం బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం కృషి చేస్తామన్నారు. ఇప్పటికే సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం, పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపించామన్నారు. ఇటీవల న్యూఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్రపర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి సూర్యలంక

- తరువాయి 2లో..



## పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు

- ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే శిరీషదేవి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపుకుగురైన నిర్వాసిత గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి కలిసి స్వాగతం పలికారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిశీలించిన అనంతరం నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖాముఖి నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. నిర్వాసితులతో ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..



## పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గురువారం జగన్నాధపురం ఆజమ్ ఈమసీదు నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందు కార్యక్రమంలో

- తరువాయి 2లో..

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి

- కాకినాడలో ఎర్రటి ఎండలో కదం తొక్కిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు
- సమస్య పరిష్కరించకపోతే ఛలో విజయవాడ నిర్వహిస్తాం : డివైఎఫ్ఐ





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని, లేని పక్షంలో ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని డివైఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి జి.రామన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కాకినాడలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ముందుగా కాకినాడ నగరంలో బాలాజీ చెరువు సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈసందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడు గత ప్రభుత్వం

- తరువాయి 2లో..



## రూ.9.81 లక్షల పన్ను బకాయిపై సీజ్‌కు చర్యలు..

-కమిషనర్ శ్రీ విద్య

**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** సామర్లకోట పట్టణంలోని పెద్దాపురం ఏడిపి రోడ్‌లో గల పాత రిజిస్టర్ కార్యాలయం పక్కన ఉన్న పెట్రోల్ బంక్‌కు చెందిన ఒక భవనం, దాని వెనకాల ఉన్న ఖాళీ స్థలం పన్నులు రూ.9,81,421 బకాయి

- తరువాయి 2లో..

# పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి

**మొదటిపేజి తరువాయి**

2022 నవంబర్ 28న 6100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హజరైయ్యారు. ఇందులో 92 వేల మంది అర్హత సాధించారని, రెండేళ్లు సుదీర్ఘ పోరాటం తర్వాత ఫిజీకల్ ఈవేంట్స్ నిర్వహించారు.ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఒరిగింది ఎమి లేదని అన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 20వేలు దాక పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరి వాటి సంగతి ఏమిటి అని ప్రశ్నించారు.గత మూడేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, రూం అద్దెలు కట్టలేక, పుస్తకాలు కోనలేక,భార్యను, కుటుంబాన్ని వదిలేసి చదువుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటున్నారు. యువగళంలో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ అధికారంలోకి రాగానే గోంతు ముగబోయిందిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పిడి ప్రసాద్, జిల్లా నాయకులు టి.రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతతో ఆటలు ఆడుతోందన్నారు. పది నెలలో ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల ఇలాగే వ్యవహరిస్తే పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకి అందజేశారు.ఈ కార్యక్రమం లో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు పవన్, నాయుడు, వేణుగోపాల్, ప్రవీణ్, వినీత్, సురేష్, హరీష్ కుమార్, జగన్, రామారావు, కృష్ణ, జగన్నాథరావు, పూర్ణ, శ్యాంబాబు వందలాదిమంది పాల్గొన్నారు.

# నేడు సామర్లకోట టిటిడిసిలో జాబ్ మేళా..

**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** జిల్లా మహిళా సాధికార సంస్థ అయిన సామర్లకోట టిటిడిసి శిక్షణ కేంద్రంలో ఈనెల 29వ తేదీ శనివారం నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా జాబ్స్ కోఆర్డినేటర్లు శివ, రేవతిలు తెలిపారు. గురువారం వారు ఒక ప్రకటనలో తెలుపుతూ బ్లూ ఓషన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్జి ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్, టీం లీజుకంపెనీల్లో ఉద్యోగాలకుఈ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్లూ ఆప్షన్ కంపెనీలో ప్రోడక్ట్ ఆపరేటర్లుగా పని చేసేందుకు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, మెకానికల్ ఇంజనీరింగ్ పురుషుల అవసరమన్నారు. ఎల్జి ఆథరైజ్డ్ కంపెనీలో ఫీల్డ్ ఇంజనీర్ ఖాళీలకు ఇంటర్, డిప్లమో, ఏదైనా డిగ్రీ అర్హత గల స్త్రీ, పురుషులు అవసరమన్నారు. ఏం లేదు కంపెనీలో బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్షిప్ మేనేజర్లు ఉద్యోగాలకు ఇంటర్ ఏదైనా డిగ్రీ విద్యార్హత గల యువతీ యువకులు అవసరమన్నారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఈ ఎంటో ఇంటర్వ్యూలకు నేరుగా హాజరు కావాలన్నారు. విద్యార్హత ధృపత్రాలతో పాటు ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో 29వ తేదీ శనివారం ఉదయం 9గంటలకు సామర్లకోట టిటిడిసి శిక్షణ కేంద్రంలో హాజరు కావాలన్నారు. ఎప్పటికైనా యువతకు జీతం రూ. 20వేలు నుంచి రూ. 25 వేల వరకు ఉంటుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జాబ్ కోఆర్డినేటర్లు శివ, రేవతిలు తెలిపారు.

# నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి

**పెదపూడి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా కేవలం సభ్యుల నిధులతోనే నిర్వహించబడుతున్న గొల్లల మామిడాడ లోగల జిఆర్ఎస్ఏ ది ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. బుధవారం మండల డిప్యూటీ తహసిల్దార్ జె గోవింద్ ప్రధాన ఎన్నికల అధికారిగా, ప్రముఖ న్యాయవాది మండ రాజారెడ్డి ఎన్నికల పర్యవేక్షకునిగా నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన ద్వారంపూడి భాస్కర రెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈయన గతంలో లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా పనిచేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.అధ్యక్షుని ఎన్నిక అనంతరం ఎన్నికల పర్యవేక్షకునిగా ఉన్న మండ రాజారెడ్డి క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యదర్శిగా పప్పు శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా పడాల సత్యనారాయణ రెడ్డి (పిఎస్ఆర్), నల్లమిల్లి భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ గా ద్వారంపూడి బంగార్రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ద్వారంపూడి సోమిరెడ్డి, జాయింట్ ట్రెజరర్‌గా ద్వారంపూడి శ్రీనివాస్ రెడ్డి, ద్వారంపూడి వెంకట కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పప్పు చిన్నారెడ్డి తో సహా మరో 10 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నిక కాబడ్డ ద్వారంపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, క్లబ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సత్తి భగవాన్ రెడ్డి, మాజీ ఛాంబర్ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు ద్వారపూడి వెంకటరెడ్డి (చింతపండు),సబ్బెళ్ళ అప్పారెడ్డి(బీము),సబ్బెళ్ళ మోహన్ రెడ్డి, సబ్బెళ్ళ శివన్నారాయణ రెడ్డి, సబ్బెళ్ళసూరన్న బాబు, కొవ్వూరి వెంకటరెడ్డి (చైతన్య), ద్వారంపూడి బ్రహ్మానంద రెడ్డి, ద్వారంపూడి జగదీశ్వర్ రెడ్డి, ప్రత్యూష మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : గురువారం పెద్దాపురం పట్టణంలో స్థానిక మున్సిపల్ సెంటర్‌లో ఆర్టీసి బస్ ఢీకొనడంతో పెద్దాపురం పట్టణానికి చెందిన బత్తుల పార్వతి (45) అనే మహిళ గాయాలకు గురయ్యిందని ఎస్సై వి.మౌనిక తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే ఎస్సై మౌనిక తన సిబ్బందితో హుటాహుటిన అక్కడకు వెళ్ళి మహిళను ఆటోలో ఎక్కించి పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మౌనిక పేర్కొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవులకు తీరని లోటు

**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవులకు తీరనిలోటని ఏలేశ్వరం పాస్టర్లు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పట్టణంలో బెరాకా ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తొలుతప్రవీణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మ శాంతికి మౌనం పాటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కే.పాల్ ప్రసాద్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవులకు తీరని లోటని,ఆయన మృతిక్రైస్తవ సోదరులం దరినీ తీవ్రదిగ్భ్రాంతికిగురి చేసిందన్నారు.ప్రవీణ్ పగడాల మృతి పై ప్రభుత్వం పూర్తి విచారణ జరిపి నిజ నిర్ధారణ చేయాలని ప్రభుత్వాన్నికోరుతున్నామన్నారు. అలాగే పాస్టర్లు అంటే ప్రార్థన ద్వారా మంచి కోరుతాం కానీ చెడు చేయమని ఆయన అన్నారు. జరిగిన సంఘటనలో ఒక నక్షత్రాన్ని కోల్పోయామన్నారు.సోషల్ మీడియాలో క్రైస్తవులపై అనేక పోస్టులు పెడుతున్నారని అలాంటివాటి ప్రభావం వలనశాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న దుష్పరిణామాలపై ప్రభుత్వం దృష్టి సారించి పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రూ.9.81 లక్షల పన్ను బకాయిపై సీజ్‌కు చర్యలు..

**మొదటిపేజి తరువాయి**

ఉన్న కారణంగా సంబంధిత భవనాన్ని సీజ్ చేసేందుకు మున్సిపల్ అధికారులు గురువారం ప్రయత్నించారు. అయితే యజమానులు రెండు రోజులుగడువును కోరడంతో తాత్కాలికంగా వారిని హెచ్చరిస్తూ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్‌కమిషనర్ ఏశ్రీవిద్య మాట్లాడుతూ పెట్రోల్ బంకుకు చెందిన భవనం దాని వెనకనఉన్న ఖాళీ స్థలాలకు సంబంధించి 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు యజమానులు మున్సిపాలిటీకి పన్నులు చెల్లించనికారణంగా రూ.సుమారు పది లక్షల వరకు బకాయి పడ్డారన్నారు. పన్ను చెల్లించాలంటూ పలుమార్లు మున్సిపల్ సిబ్బంది వెళ్లి రెడ్ నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని యజమానులు స్వీకరించకపోవడంతో అది మొండి బకాయిగా ఉండిపోయిందన్నారు. ఇక చేసేది లేక పన్ను బకాయి ఉన్న ఆస్తులను సీజ్ చేసేందుకు సచివాలయం మహిళా పోలీస్, సిబ్బందితో వెళ్ళగా యజమాని పన్ను చెల్లింపుకు రెండు రోజులు గడువు కోరినట్టు కమిషనర్ చెప్పారు. తమకు చెందిన ఆస్తులు విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, అవి ఆరు నెలల్లో పరిష్కారమయ్యే అవకాశం ఉన్నందున ప్రస్తుతం పాక్షికంగా కొంతమంది బకాయిని చెల్లించనున్నట్టు యజమాని అధికారులకు హామీ ఇచ్చారు.

ఇచ్చిన మాట ప్రకారం రెండు రోజుల్లో పన్ను చెల్లించుకుంటే ఆస్తులను సీజ్ చేయనున్నట్టు కమిషనర్ శ్రీవిద్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ అధికారి శ్యామల, ఆర్ఐ సురేంద్ర, మేనేజర్ రాజు, మున్సిపల్ కౌన్సిలర్ జట్లా మోహన్, సచివాలయ మహిళా పోలీస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్కర ఎత్తిపోతల పథకం తాళ్లూరు లిఫ్టుకు మరమతులకై చంద్రబాబుకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**మొదటిపేజి తరువాయి**

రూపాయలు అంచన వేసినారు. ముఖ్యమంత్రి గారు ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట వచ్చినప్పుడు పుష్కర రైతులు, నేను ఈ స్కీము రిపేర్ చేసి రైతులను ఆదుకోవాలని కోరగా చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెస్ పైప్ లైన్లు వేసి పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తానని హామీ ఇచ్చారని కావున 52 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం తో పాటు ఎస్టిమేట్ కాఫీ అందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సాయి ప్రసాద్ కి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

# సూర్యలంక బీచ్‌కుమహర్దశ

**మొదటిపేజి తరువాయి**

బీచ్‌కు నిధులు ఇవ్వమని కోరానని అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన నిధులు విడుదలకు ఆమోదం తెలిపినందుకు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా నూతన టూరిజం పాలసీ, పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పన తదితర వినూత్న నిర్ణయాలతో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, అధికారులకు విలువైన సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర పర్యాటక ప్రగతికి కృషి చేస్తున్న టూరిజం సెక్రటరీ అజయ్ జైన్,ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటకశాఖ అధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మరిన్ని భారీ పర్యాటక ప్రాజెక్టులు వస్తాయని మంత్రి దుర్గేష్ అన్నారు.సమిష్టి కృషితో రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్‌గా తయారుచేసుకుందామని అధికారులకు పిలుపు నిచ్చారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తో చొరవతో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి రూ.269.86 కోట్లు నిధులు విడుదలయ్యాయి. అందులో భాగంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ క్రింద అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ.172.34 కోట్లు మంజూరు కాగా సంబంధిత పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది.

తాజాగా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ కు రూ.97.52 కోట్ల విడుదలకు ఆమోదం లభించింది.పర్యాటక రంగానికి నిధుల వెల్లువతో రాష్ట్ర పర్యాటకానికి మంచి రోజులు వచ్చాయని పలువురు కొనియాడుతున్నారు.

# పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు

**మొదటిపేజి తరువాయి**

నారా చంద్రబాబు నాయుడు ముఖాముఖి మాట్లాడి అన్ని సమస్యలు తెలుసుకున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యే లోపు నిర్వాసితుల సమస్యలు పరిష్కారంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు అన్ని విధాలా సాయపడేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

**మొదటిపేజి తరువాయి**

కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అల్లాను ప్రార్థిస్తూ ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని,మనిషి సత్ప్రవర్తనతో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని ఉపవాసదీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు.పవిత్రరంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూదైవమార్గంలో కొండబాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులుఅలీ ఖాన్, కార్యదర్శి భాష, ట్రెజరర్ ఎండి అన్సర్,MD ఖాన్,SKరహీమ్, తాజద్దీన్, MA బేగ్,ఖాదర్‌ఆలీఖాన్,జమీల్, ఫైసల్, అన్వర్,పాల్గొన్నారు.

# ప్రలోభపెట్టి విజయం సాధిస్తే అది విజయం కాదు

– కూటమి ప్రభుత్వం నియంతృత్వ ధోరణి ప్రజలు హర్షించరు
– రూరల్ జెడ్పిటిసి నురుకుర్తి రామకృష్ణ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రూరల్ మండలం 18 ఎంపీటీసీ స్థానాలు గాను వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 15 మంది సభ్యులు ఉండగా జనసేన పార్టీ ఏ విధంగా ఎంపీపీ విజయం సాధిస్తుందని, కేవలం తమ పార్టీ సభ్యులను భయపెట్టి, ప్రలోభాలకు గురిచేసి ఈ ఎన్నికల్లో ఎంపీపీగా విజయం సాధించామని చెప్పుకోవడం కూటమి ప్రభుత్వం నియంతృత్వ ధోరణికి అద్ధం పడుతుందని రూరల్ మండలం జడ్పిటిసి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నురుకుర్తి రామకృష్ణ (కిట్టు) ఎద్దేవా చేశారు. రూరల్ మండలం ఎంపీపీ ఎన్నిక అనంతరం స్థానిక మాజీ శాసనసభ్యులు కురసాల కన్నబాబు స్వగృహం వద్ద జడ్పిటిసి కిట్టు, రూరల్ మండలం ఎంపిటిసి సభ్యులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కాకినాడ రూరల్ మండలం 18 ఎంపీటీసీ స్థానాలు గాను వైసిపి పార్టీ 15 స్థానాలు గెలుచుకుందని జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం అప్పటి ఎంపీపీగా గోపిశెట్టి పద్మజ బాబ్జి ఎన్నికయ్యారని అనంతరం జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం గోపిశెట్టి పద్మజ బాబ్జి రాజీనామా చేశారని తరువాత పుల్ల కోటేశ్వరరావు ఎన్నిక కావలసి ఉందని అయితే తమలో ఉన్న సభ్యులను కూటమి ప్రభుత్వ నాయకులు భయభ్రాంతులకు గురిచేసి, ప్రలోభాలకు గురి పెట్టి ఏడుగురు సభ్యులను వారి పార్టీలో చేర్చుకున్నారని, ఇలా చేర్చుకుని నేడు ఎన్నిక నిర్వహించి ఎంపీపీ తాము విజయం సాధించామని చెప్పుకోవడం దారుణమన్నారు. ఈఅప్రజాస్వామిక ఎన్నికల్లో తమ 8 మంది సభ్యులు పాల్గొనకుండా వాకౌట్ చేయడం జరిగిందని, మిగిలినసభ్యులతో వారు ఎన్నిక నిర్వహించుకున్నారన్నారు. కాకినాడ రూరల్ మండలంలో ఇలాంటి సాంప్రదాయం ఇప్పటివరకు లేదని, నేడు కూటమి ప్రభుత్వం సాంప్రదాయాలకు వ్యతిరేకంగా కేవలం రాజకీయ దురుద్దేశంతో ఇలా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గోపిశెట్టి పద్మజ బాబ్జి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు బకాయిల విడుదలపై హర్షం

– ఎమ్మెల్యే కొండబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎపిఎన్‌జిజివో



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు రూ.6200 కోట్ల బకాయిలను విడుదల చేసి ఉద్యోగులకు చెల్లించిన కూటమి ప్రభుత్వమునకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఏసీ పక్షాన కాకినాడ సిటీ శాసనసభ్యులు కొండబాబుని ఎపిఎన్‌జిజివో సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్‌జిజీవో అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్‌రావు, కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ, సహ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు మరియు కాకినాడ టౌన్‌అధ్యక్షులు అరదాడి సత్తిరాజు కృతజ్ఞతలు తెలియజేసినారు. అంతేకాకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తమ సహాయ సహకారములు అందించినందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్జీవో మహిళా విభాగం చైర్ పర్సన్ బి.సుజాత మరియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మి, జిల్లా కో–చైర్ పర్సన్ భారతి, కాకినాడ టౌన్ సంయుక్త కార్యదర్శి బి.వెంకట లక్ష్మి కొండబాబుని కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేసినారు.

## జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కి ఎపిఎన్‌జిజివో కృతజ్ఞతలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తమసహాయ సహకారములు అందించిన కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌ని ఎపిఎన్‌జిజివో సభ్యులు కలసి తమ కృతజ్ఞతలు తెలియచేశారు.


ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్‌జిజీవో అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు మరియు మహిళా విభాగం చైర్ పర్సన్ బి.సుజాత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మి, మహిళా విభాగం కో చైర్ పర్సన్ భారతి మరియు కాకినాడ టౌన్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, సంయుక్త కార్యదర్శి బి.వెంకటలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ఎటపాక మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదవరం నియోజకవర్గం ఎటపాక మండలంలో గురువారం రంపచోదవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు ఎటపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా టీడీపీ మండల నాయకులు మాట్లాడుతూ రంపచోదవరం నియోజకవర్గంలో ఎటపాక మండలం 5405 మెంబర్ షిప్ రెండో స్థానంలో నిలిచిందని, పార్టీకి కార్యకర్త అండ అని వారు అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, జిల్లా నాయకులు కిలారీ వెంకటేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, పాటి సంపత్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నలజాల మధు, ఐటీడీపీ మండల చాంపియన్ బాచినేని శ్రీకాంత్, బాచినేని మల్లేశ్వరరావు, దుద్దుకూరి సతీష్, పురేటి వెంకటేశ్వరరావు, బలుసు సుబ్బారావు, నలజాల. శ్రీనివాస్, బానోత్ సక్రు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, దానే రాజు, చేకూరి రమేష్, భానోత్ అశోక్, బానోత్ సేటియా, చేకూరి సత్యనారాయణ, చేకూరి రామకృష్ణ, రెడ్డిబోయిన సాయిబాబు, సరిహద్దు వెంకన్న, ఉండేటి వెంకన్న, చిదర గడ్డ ఏడుకొండలు, గుమ్మడి నరసింహారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, పేరాల వెంకన్న, దనిశెట్టి సత్యనారాయణ, నడిపింటి వెంకన్న, దుద్దుకూరు నవీను, లంకేపెల్లి సత్యనారాయణ, లకమల్ల వెంకటేశ్వర్లు, వలపర్ల మహేష్, రాజేష్, సురేష్, గుమ్మడి సాయికిరణ్, దుద్దుకూరి రాము, పాలడుగు నవీన్, మువ్వ సందీప్, దాడి రామకృష్ణ, రాసాల మధు, సద్దెనపు సత్యనారాయణ, సిలివేరి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12న పవమాన హెూమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా కాకినాడ గుడారి గుంట జర్నలిస్టు కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణ ంలో శ్రీ దాస ఆంజనేయ స్వామివారి షష్టమ వార్షికోత్సవ సందర్భంగా ఏప్రిల్ 12న పవవమాన హెూమం మరియు నవగ్రహ హెూమం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మధ్య పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. హెూమ కార్యక్రమము నిర్వహించడం ద్వారా ఆరోగ్యము, విద్య, వివాహం, ఉద్యోగం వంటి విషయాలలో ఏమైనా అవాంతరాలు గాని దోషాలు గాని ఉన్న యెడల నివారణ అవుతుందని అందరికీ శుభం చేకూర్తుందన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామివారికి తేనాభిషేకము మరియు తమలపాక పూజ కూడా నిర్వహించబడుతుందని, భక్తులు స్వయంగా పాల్గొనదలచినవారు ముందుగా వారి వివరాలను తెలియపరచాల్సిందిగా ఆయన కోరారు. ఇతర వివరాలకు 8074053986లో సంప్రదించవ చ్చున్నారు.

## నాలా చట్టం రద్దు చేయడం అనర్ధదాయకం

– పౌరసంక్షేమ సంఘం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చడానికి (నాలా చట్టం) నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్స్ వ్యవసాయేతర భూముల మదింపు చట్టం (నాలా) అడ్డు కావడం వలన రద్దు చేసే ప్రక్రియ చేపట్టడం తాత్కాలిక ప్రయోజనాలు మినహా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు భస్మాసుర హస్తంగా తయారవుతుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. 1963 నుండి నాలా చట్టం భూమి యాజమాన్యానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను నియంత్రించే సాధనంగా వుందన్నారు. భూమి యాజమాన్యానికి భూమి బదిలీకి భూమి పన్నుల నియమాలను భూమి వివాదాల పరిష్కారానికి సంబంధించిన నియమాలను నిర్దేశిస్తున్నదన్నారు. అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు మార్చుకునే ప్రక్రియను నియంత్రించే చట్టంగా వుండడం వలన రద్దు చేసేందుకు దుస్సాహసం చేయడం తగదన్నారు. 1963లో ప్రవేశపెట్టబడి నాలా చట్టం వలన ఇబ్బందులు వున్నప్పటికీ అనేక సవరణలు మార్పులు జరిగాయన్నారు. నెత్తి మీద పేలు వున్నాయని గుండు గొరిగినట్లు, మనీ కలెక్షన్ సెంటర్ పేరిట నాలా చట్టం రద్దయితే అన్నం పండించే భూములన్నీ తెగనమ్ముకునే వ్యవసాయేతర భూమిగా మారిపోతుందన్నారు. నాలా చట్టంలో ఎదురయ్యే ఇబ్బందులను ఇప్పటి అవసరాలకు వీలుగా పరిష్కరించాలి తప్ప రద్దు చేయడం విశాల ప్రజాక్షేమానికి, వినియోగదారుల సంక్షేమానికి మేలు చేయదన్నారు. నాలా చట్టం రద్దు వినాశనకరమని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు.

## పెరవలి మండల కో ఆప్షన్ మెంబర్‌గా షేక్ వజీరుద్దీన్ ఏకగ్రీవ ఎన్నిక



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల ప్రజా పరిషత్ గతంలో కో ఆప్షన్ సభ్యుడైన, షేక్ ఇస్మాయిల్ ఇటీవలే మరణించినందున కొత్త నెంబర్ను ఎన్నుకునే నిమిత్తం మార్చి 27వ తేదీ గురువారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశమైన ఎంపీటీసీలు కో ఆప్షన్ మెంబెర్‌గా ఉంటూ మరణించిన షేక్ ఇస్మాయిల్ స్థానంలో ఆయన తండ్రి షేక్ వజిరుద్దీన్ ని కో. ఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో 19 మంది ఎంపీటీసీలు పాల్గొని షేక్ వజేరుద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు నియామక పత్రం అందజేసిన ఎన్నికల స్పెషల్ ఆఫీసర్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చార్య సీతారాం ప్రసాద్ ఎంపీటీసీలు మండలాధికారులు పాల్గొన్నారు.

# పిల్లల విషయంలో తల్లితండ్రులు శ్రద్ధ వహించాలి

– సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
– కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్
– ఈతకోట గ్రామంలోని జెడ్పిపాఠశాలలో అవగాహన కార్యక్రమం



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** పిల్లల పట్ల తల్లితండ్రులు శ్రద్ధ వహించి కంటికి రెప్పలా జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ అన్నారు. మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావులపాలెం పోలీస్ వారి ఈతకోట గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థుల తల్లీ తండ్రులకు పలు విషయాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ యొక్క సదస్సుకు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులకు తల్లితండ్రులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ యాప్‌లు, ఇన్‌స్టా గ్రామ్ ఆన్‌లైన్లో మోసాలు చేస్తున్న అజ్ఞాతవ్యక్తుల వలలో పడకండన్నారు. ఇదే పనిగా కొంతమంది వ్యక్తులు అమాయక ప్రజలను మభ్య పెట్టి మోసానికి పాల్పడుతున్నారన్నారు. మద్యం, గంజాయి మత్తుకు బానిసలవున్నారని, ఇటువంటి వ్యక్తులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పిల్లలు బయటకు వెళ్లి ఏంచేస్తున్నారో తల్లితండ్రులు చూసుకుంటూ ఉండాలని కోరారు. సెల్‌ఫోన్లు చెడు మార్గానికి కాకుండా మంచికి వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు అటు మీ జీవితాలు బాగుండాలని కోరుకునే తల్లితండ్రుల మాటలను ఇటు భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయల మాటలను గౌరవించాలన్నారు. ఆన్‌లైన్ గంజాయి, క్రికెట్ బెట్టింగ్, ర్యాగింగ్, జూదం నేరాలు వంటివాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. అటువంటి వాటికీ ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ర్యాగింగ్ చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, డ్రగ్స్, గంజాయి లాంటి వ్యసనాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు. చిన్న వయసులో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు. బండ్ల మీద ప్రయాణించేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే పలు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చూస్తుండగానే కుటుంబంలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం చిన్నభిన్నమైయ్యిపోయి చాలా నష్టపోయిన కుటుంబాలను, సందర్భాలను కళ్ల ముందర చూస్తున్నామని దీనిపై అవగాహన పెంచుకుని నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సిఐ ఎమ్.శేఖర్ బాబు, ఎస్సై యన్.రాము, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.కృష్ణారెడ్డి, పాఠశాల చైర్మన్ పిప్పర రమేష్, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పగడాల ప్రవీణ్‌కు చింతూరు డివిజన్ పాస్టర్ల ఘన నివాళి

**ఎటపాక, మేజర్ న్యూస్ :** పగడాల ప్రవీణ్ తీరాని లోటు అని చింతూరు డివిజన్ పాస్టర్‌లు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కిష్టవరం గ్రామంలో చింతూరు డివిజన్ పాస్టర్ ల సమావేశం కృపా గాస్పెల్ చర్చి పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రత్యేక నిర్వహించి, కొవ్వొత్తులు వెలిగించి ప్రవీణ్ కు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా చింతూరు డివిజన్ పాస్టర్లు మాట్లాడుతూ ఈ మరణం క్రైస్తవ సమాజానికి తీరాని లోటు అని, మంచి బోధకుడు ఈ లోకాని విడిచి పెట్టడం చాలా బాధాకరం అని వారు అన్నారు. పగడాల ప్రవీణ్ క్రైస్తవ సమాజానికి ఎన్నో సేవలను అందించారు అని, ఆయన సేవలు మరువలేనివి అని వారు అన్నారు.



# భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనులు

– డిప్యూటీ కమిషనర్ చక్రధర్ రావు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనులు చేస్తున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్రావు అన్నారు. గురువారం ఆయన డి.ఎస్.పి మురళీమోహన్‌తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శని, ఆదివారాల్లో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించేందుకు వస్తున్నందున వారికి తగ్గ వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు పనులు చేస్తున్నామని అన్నారు. పనులలో గుత్తేదారులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

# పులిదింది ఉపసర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ అడ్డదారులు

– మండలం వైఎస్‌ఆర్సిపి కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** విలువలు అనేవి చాలా ముఖ్యమని నేడు ఆత్రేయపురం టిడిపి నాయకులు విలువలు విశ్వాసనీయతకు తిలోదకాలు ఇచ్చి అడ్డదారుల్లో ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోవడం సిగ్గుచేటని మండలం వైఎస్‌ఆర్సిపి కన్వీనర్ కనుమూరి శ్రీనివాస రాజు అన్నారు. గతంలో సర్పంచ్, ఉప సర్పంచ్ రెండింటిని వైఎస్‌ఆర్సిపి కైవసం చేసుకుంది. అప్పుడు ఉప సర్పంచ్ పదవి చిన్నం బేబీ, మావుళ్ళ శ్రీనివాస్ రావు అను ఇరువురికి కావాలని పట్టుబట్టడంతో జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం మొదటి రెండున్నర సంవత్సరాలు చిన్నం బేబీ తదుపరి రెండున్నర సంవత్సరాలు మావుళ్ళ శ్రీనివాసరావు కి ఒప్పందం చేశారు. అనుకున్న ఒప్పందం ప్రకారం చిన్నం బేబీ పదవీకాలం పూర్తి కావడంతో ఆమె పదవికి రాజీనామా చేయగా ఉప ఎన్నికల నేపథ్యంలో ఈ పదవి ఇదే పార్టీ వార్డు మెంబర్ అయినటువంటి మావుళ్ళ శ్రీనివాస్ కి ఒప్పందం ప్రకారం ఇవ్వాలి. గురువారం ఉదయం ఎన్నికలు కావడంతో వైఎస్‌ఆర్సిపికి చెందిన కనుమూరి సూర్య సుందర సీతకుమారి ఇంటి వద్ద వైఎస్‌ఆర్సిపి నాయకులు వార్డ్ మెంబెర్స్ సమావేశం ఏర్పాటు చేసుకొని మావుళ్ళ శ్రీనివాసరావు నూ ఉప సర్పంచ్ గా ఎన్నుకొని గ్రామపంచాయతీకి వెళ్లి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. తర్వాత మావుళ్ళ శ్రీనివాసరావును టిడిపి పెద్దలు మభ్యపెట్టి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి కండువాను మావుళ్ళ శ్రీనివాసరావుకు కప్పి టిడిపి పార్టీ ఉపసర్పంచిగా ప్రకటించుకోవడం సిగ్గుచేటని అన్నారు.

## సమాజాన్ని ప్రభావితం చేసేది నాటకరంగం
## - డా అడ్డాల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ రంగస్థల దినోత్సవం సంధర్భంగా ప్రముఖ రంగస్థల కళాకారుడు బొట్టాఅనిల్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాలమాట్లాడుతూ ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 27న జరుపుకుంటారు, ఈ రోజు నాటక కళను, దాని అభ్యాసకులను మరియు సాంస్కృతిక మరి యు మానవ వ్యక్తీకరణలో దాని పాత్రను గౌరవించడానికి అంకితం చేయబడింది అని అన్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించ ్డానికి, మానవ హక్కులను ప్రోత్సహించ డానికి మరియు ప్రపంచ వ్యాప్తంగా సమాజాలను ప్రభావితం చేసే సంబంధిత అంశాలతో నిమగ్నమవ్వడానికి రంగస్థలం యొక్క శక్తి గురించి అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఒక వేదికగా పనిచేస్తుందని అన్నారు. బొట్టా అనిల్ మాట్లాడుతూ నాటక రంగం సాంస్కృతిక మరియు భాషాపరమైన అడ్డంకులను అధిగమించే ప్రపంచ భాష అని, ప్రపం చ నాటక దినోత్సవం నాటక రంగం వివిధ సంస్కృతుల మధ్య అవ గాహనను సృష్టించగలదనే ఆలోచనను ప్రోత్సహిస్తుందని, చివరికి ఇది గొప్ప సానుభూతి మరియు ఐక్యతకు దారితీస్తుందని అన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి ఆహ్వానం

**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పరిధిలో గల విస్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలో జగ్గవరం మినీ అంగన్వాడీకార్యకర్త,నందిగామ-1 అంగన్వాడీ సహాయకురాలు, నెల్లిపాక గ్రామ పంచాయతి పరిధిలో గోగుపాక గ్రామంలో అంగన్వాడీ సహాయకురాలు, టీపీ వీడు గ్రామ పంచాయతీ పరిధిలోఎన్‌టీఆర్‌కాలనీలో అంగన్వాడీ సహాయకురాలు, గన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలో కాపుగొంపల్లి అంగన్వాడీ సహాయకురాలు,ఎటపాక పంచాయతీపరిధిలో మేడువాయిలో అంగన్వాడీ సహాయకురాలు పోస్టులభర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ఎటపాక సిడిపిఓ విజయ్ గౌరీ గురువారం తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు మార్చి 26 నుంచి ఏప్రిల్ పదో తారీకు వరకు ఐసిడిఎస్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన జ్యోతుల నవీన్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, జగ్గంపేట గ్రామపంచాయతీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మజ్జిగ, చల్లని మంచినీళ్ల చలివేంద్రం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వేసవికాలం రావడం ఎండ తీవ్రత పెరగడంతో ప్రతి ఒక్కరికి మజ్జిగ మంచినీళ్లు అందజేయాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చలివేంద్ర ఏర్పాటు చేయడం దీనికి జగ్గంపేట గ్రామపంచాయతీ సహాయ సహకారాల అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గంపేట సెంటర్ టిడిపి జెండా స్థూపం నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈఓఆర్డీ భాస్కరరావు, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, బదిరెడ్డి బాబి, కోడూరి సత్యనారాయణ, సందక శంకర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ ఎంపీపీ జనసేన కైవసం

- మండల పరిషత్ అధ్యక్షురాలుగా అనంతలక్ష్మి ఏకగ్రీవం
- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం : ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కాకినాడ రూరల్ మండల పరిషత్ పై పాగా వేసింది. గురువారం జరిగిన మండల పరిషత్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో 12 మంది ఎంపీటీసీ సభ్యులు జనసేన పార్టీ ఎంపీటీసీ నందిపాటి అనంత లక్ష్మి త్రిమూర్తులుకు మద్దతు పలికారు. ఉదయం 10 నుంచి 11 మధ్యలో అధ్యక్ష పదవికి జరిగిన నామినేషన్ ప్రక్రియలో ఒక్క నామినేషన్ రావడంతో మెజార్టీ సభ్యులు ఆమోదంతో పదకొండు గంటలకు ఏకగ్రీవంగా మండల పరిషత్ అధ్యక్షురాలుగా నందిపాటి అనంతలక్ష్మీ త్రిమూర్తులును ఎన్నికల అధికారి అడపా వెంకటలక్ష్మి ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ముఖ్య ఎన్నికల అధికారి హెూదాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఎక్స్ అఫిషియో హెూదాలో ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొన్నారు. మిగిలిన వైఎస్సార్సీపీ కి చెందిన ఎంపీటీసీ సభ్యులు ఈ ఎన్నికల్లో హాజరు కాలేదు. దీంతో మండల పరిషత్‌పై పూర్తి ఆధిపత్యం జనసేన సాధించింది. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష రాలు అనంతలక్ష్మీ తో ప్రమాణ స్వీకారం ఎన్నికల అధికారిని అడపా వెంకటలక్ష్మీ చేయించారు.ఎంపీడీఓ పసుపులేటి సతీష్ పర్యవేక్షణలో పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాలు దిశగా పయనించడం గర్వంగా ఉందన్నారు. దీనికి కారణం మా పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి పెద్ద పీట వేయడం గర్వంగా ఉందన్నారు. పార్టీలకతీతంగా కాకినాడ రూరల్ మండలంలో గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. మొట్ట మొదటిసారిగా మండల పరిషత్ అధ్యక్షరాలుగా నందిపాటి అనంత లక్ష్మీ త్రిమూర్తులు ఎన్నికవడం పట్ల ఆమెను అభినందించారు. పార్టీని నమ్ముకున్నవారికి ఎపుడు జనసేన అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బాణా సంచాపేల్చి స్వీట్లు పంచారు. అక్కడ నుంచి ఎమ్మెల్యే నానాజీ కార్యాలయంకు భారీ ర్యాలీగా జనసేన పార్టీ కార్యకర్తలు నూతన ఎంపీపీ అనంత లక్ష్మీ త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి ఎమ్మెల్యే నానాజీకి కృతజ్ఞతలు తెలిపారు. అక్కడ నుంచి స్వంత గ్రామం పండూరులో సంబరాలు చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్పవరం సిఐ బొక్క పెద్దిరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## నవోదయ ఫలితాల్లో ప్రతిభ చూపిన విక్టరీ స్టడీ సర్కిల్ విద్యార్థులు



**కోటనందూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సంచలన విజయాన్ని సాధించిన విక్టరీ స్టడీసర్కిల్ విద్యార్థులకు విక్టరీ యాజమాన్యంఅభినందన కార్యక్రమాన్ని ఘన ంగా నిర్వహించింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోటనం దూరు మండల పరిధి తెలుగుదేశం యువ నాయకులు వెలగా కృష్ణారావు, ఎంపీపీ లగుడు శ్రీనివాసరావు, కిషోర్, అనుకూల రిచర్డ్ సామ్యూల్ పాల్గొని సీటు సాధించిన ప్రతి విద్యార్థినిని అభినంది ంచారు. కృష్ణారావు మరియు శ్రీనివాసరావు మాట్లాడుతూ అల్ప జ్ఞాన స్థాయి విద్యార్థులను అత్యున్నత జ్ఞాన స్థాయి విద్యార్థులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయులకు అతి పెద్ద ఛాలెంజ్ అని, అందులో విక్టరీ స్టడీ సర్కిల్ విజయవంతం అయిందని కొనియాడుతూ విక్టరీ స్టడీ సర్కిల్ ఉపాధ్యాయులను ప్రశంసించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత మైన భవిష్యత్తుకు బాటలు వేస్తున్న విక్టరీ స్టడీ సర్కిల్ అధినేత పి.చిన్నిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నవోదయకు సీట్లు సాధించిన 11 మంది విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొని విక్టరీ యాజమాన్యంను అభినందించారు.

## మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యునిగా మహమ్మద్ జిక్రియ ఏకగ్రీవ ఎన్నిక



**చింతూరు,మేజర్‌న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కో ఆప్షన్ ఎన్నికలో వైయస్సార్ సిపి కార్యకర్త మొహమ్మద్ జిక్రియ కో ఆప్షన్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కో ఆప్షన్ సభ్యునిగా నన్ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని ఆయన అన్నారు. మహమ్మద్ జక్రియ ఏకగ్రీవ ఎన్నికపై వైయస్ఆర్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 23 లక్షలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 31రోజుల కాలానికి రూ.1,23,25,672లు, బంగారం 10 గ్రాములు, వెండి 1 కేజీ 925 గ్రాములు,20విదేశీ కరెన్సీ నోట్లు సమకూరాయి.అలాగే క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.2,99,236లు సమకూరింది.ఈలెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్రావు, తనిఖీ అధికారి టీవీఎస్ఆర్ ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, జిల్లా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, ఈవో లు బి.కిరణ్, బి.నరేంద్ర కుమార్, ఆలయ సిబ్బంది గ్రామస్తులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పులిదిండి ఉపసర్పంచ్ ఎన్నిక తెలుగుదేశం కైవసం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గతంలో వైఎస్ఆర్ పార్టీ ఉప సర్పంచ్ గా ఉన్న చిన్నం బేబీ రిజైన్ చేయడంతో ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో తెలుగుదేశం పార్టీకి చెందిన మావుళ్ళ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, జిల్లా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు, గ్రామ నాయకులు కనుమూరి రామలింగరాజు, తిరుపతి రాజు, సుబ్బరాజు, తోట రజిని, వార్డ్ నెంబర్ వార్డు మెంబర్లు హర్షం వ్యక్తం చేశారు.



## ఆర్టీసీ బస్ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** గురువారం పెద్దాపురం పట్ట ణంలో స్థానిక మున్సిపల్ సెంటర్‌లో ఆర్టీసి బస్ ఢీకొనడంతో పెద్దాపురం పట్టణానికి చెందిన బత్తుల పార్వతి (45) అనే మహిళ గాయాలకు గురయ్యిందని ఎస్సై వి.మౌనిక తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే ఎస్సై మౌనిక తన సిబ్బందితో హుటాహుటిన అక్కడకు వెళ్ళి మహిళను ఆటోలో ఎక్కించి పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మౌనిక పేర్కొన్నారు.

## ‘పోచమ్మ’ అమ్మవారి ఆలయ నిర్మాణానికి కృషి





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** దేవీపట్నం మండలం పరిధిలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపుకు గురవుతున్న పోచమ్మ అమ్మవారి ఆలయం పునర్ నిర్మాణానికి కృషి చేస్తానని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. దేవీపట్నం మండలం పి.గొందూరు వద్ద గండి పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ దంపతులు గురువారం సందర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజ వర్గం పరిధిలోని దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రావడంతో ముందుగా రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి పి.గొందూరు గ్రామంలో వేంచేసి ఉన్న మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ఈవో గండి లక్ష్మీకుమార్, ఆలయ పురోహితులు పూర్ణ కలశంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ నిర్మాణం గురించి ఈవో గండి లక్ష్మీకుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు నూతన ఆలయం పునర్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దంపతులను శాలువాతో సత్కరించి,అమ్మవారి జ్ఞాపిక అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి, క్లస్టర్ ఇన్చార్జి మాగాపు బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళచంటిబాబు,నియోజవర్గం మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.××

# కిచెన్ గార్డెన్‌లో కూరగాయల మొక్కలు నాటిన ఎమ్మెల్యే గోరంట్ల



**కడియం, మేజర్‌న్యూస్ :** పిల్లలకు బలవర్ధక పోషకాహారం అందించడానికి కిచెన్ గార్డెన్స్ తోడ్పడతాయని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ప్రతీ కూరలో వేసే కరివేపాకు మొక్కలను గురువారం వేమగిరి తోట రామాలయం వీధిలోని ఎం.పి.పి.-1 పాఠశాలలో వారు స్వయంగా నాటారు. పోషకాలతో కూడిన మునగను ఎం.పి.పి.ఎలుగుబంటి సత్యప్రసాద్ వేశారు. ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో ఉచితంగా దాతలు, ప్రధానోపాధ్యాయులు, సహాయోపాధ్యా యుల సహకారంతో అమలు చేస్తున్న మజ్జిగను విద్యార్థులకు ఎమ్మెల్యే గోరంట్ల పంపిణీ చేసారు. ఎం.పి.పి. వెలుగుబంటి ప్రసాద్ తదితరులకు అందించి తాము కూడా తీసుకుని త్రాగి బాగుందని ఎమ్మెల్యే కితాబిచ్చారు. ఈ పథకం అమలు చేస్తున్న హెడ్‌మాస్టర్ జయరాజు, దాతలను అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారాలతో కూడిన ఆహారం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండి చిన్నారులకు మెరుగైన ఆహారం ఇవ్వాలన్నారు. అందుకు సేంద్రియపద్ధతిలో పండించే కిచెన్ గార్డెన్స్ అనుకూలమన్నారు. ముందుగా మజ్జిగ పంపిణీ చేసిన రాజముండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్లను ఎం.పి.పి.సత్యప్రసాద్, హెడ్ మాస్టర్ జయరాజు, సహోపాధ్యాయులు ఈ విద్యాకమిటీ చైర్మన్ డి.సాయి కృష్ణ లు దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు.తొలుత పాఠశాలలోని సరస్వతీ దేవి విగ్రహానికి ఎమ్మెల్యే గోరంట్ల, ఎం.పి.పి. సత్యప్రసాద్, కూటమి నాయకులు పూలమాలలు వేసిఅలంకరించారు. అనంతరం మజ్జిగ పిల్లలకు పంపిణీ చేసారు. ఏనాడో ఒకరోజు కాకుండా వేసవిలో ప్రతీరోజు ఇలా మజ్జిగ అందించడం అభినందనీయమన్నారు. అంగన్వాడీ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన శాసనసభ్యులు గోరంట్ల పాఠశాల సందర్శించి వీరు చేసే కార్యక్రమాలను అభినందించారు. మజ్జిగ పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాల్లో సి.డి.పి.ఓ. కె.విజయ కుమారి, సి.డి.పి.ఓ టి.నాగమణి. ఆ.సి.డి.పి.ఓ. టి.కనకవల్లి , సూపర్వైజర్ సత్యశ్రీ, ప్రస్తుత మరియు మాజీ ఎంఈవోలు ఎం.ఎస్.మణికుమార్, జె.ఇ. వీరభద్ర, కూటమి నాయకులు గుత్తుల ముత్యం, చెల్లుబోయిన శ్రీను, యనమదల రాజు, వాసంశెట్టి బాలాజీ, కోలా శ్రీను, సుంకర గోపాలకృష్ణ, కాంగ్రేగుల సత్తిబాబు, పితాని శివరామకృష్ణ, సూపర్రెడ్డి జానకిరామయ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన ఆకుల రామకృష్ణ



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గోపాలపురం నుండి పొడగట్లపల్లి వెళ్లే బిటి రోడ్ పనులను రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ గురువారం ఆర్అండ్‌బి జెఈ మణి కుమార్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత ప్రభుత్వం రహదారులు నూ నిర్లక్ష్యం చేసిందని,కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు మౌలిక సదుపాయలు అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణం ముఖ్యమని భావించి వందలది మంది ప్రయాణించే పొడగట్లపల్లి గోపాలపురం రహదారి శరవేగంగా నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వందలదిమంది రైతులు తమ ఉత్పత్తులూనూ మార్కెట్‌కు తరలించేందుకు ఈ రహదారి ఎంతగానో ఉపయోగం చెందుతుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం టిడిపి గ్రామ అధ్యక్షులు అధికారి నాగేశ్వరరావు, గోపాలపురం జనసేన గ్రామఅధ్యక్షులు ఓదూరి శివ,ఆకుల శ్రీనివాస్, యళ్ల మునీశ్వరరావు, వంగ ఉమామహేశ్వరరావు, నల్లా రాజాబాబు, మీసాల భాను తదితరులు పాల్గొన్నారు.

# డివైఈవో ఆకస్మిక తనిఖీలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని మెర్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలో గురువారం రామచంద్రపురం డివైఈవో పి.రామలక్ష్మణ మూర్తి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పదోతరగతి బయలాజికల్ సైన్స్ పరీక్షకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. విద్యార్థులకు చదువు విలువ దాని పట్ల శ్రద్ధ కలిగించే అనేక విషయాలను గురించి సూచనలు ఇచ్చారు. మెర్లపాలెం పాఠశాల నుంచి జాతీయ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి మెరిట్ సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. హెచ్ఎం శ్రీవారి, పిఈటి శ్రీకాంత్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గరుడ సింహ వాహనాలపై విహరించిన స్వామివారు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అధ్యయనోత్స వాలు గురువారం మూడవరోజు ఘనంగా జరిగాయి. స్వామివారికి గోదావరి నది జల సంగ్రహణం, విశేష అర్చన కైకర్యం, ఆయుర దివ్య ప్రబంధ పారాయణ,విశేష ప్రబంధ పారాయణం, గరుడ, సింహ వాహనాలపై గ్రామోత్సవం మాడ వీధుల్లో కోలాహలంగా నిర్వహించారు.ఆలయ పరిసరాలన్నీ గోవిందనామ స్మరణతో ప్రతిధ్వనించాయి.ఆలయంలో నిర్వహించిన కేరళ వాయిద్యం అందరిని అలరించింది. ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర రావు, సిబ్బంది పర్యవేక్షించారు.

# పంటపొలాల్లో వ్యక్తి దారుణ హత్య



**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామ శివారు పంటపొలాల్లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. దొమ్మేరు గ్రామానికి చెందిన పెండ్యాల ప్రభాకర్ (45) ను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేశారు. వివరాల్లోకి వెళితే దొమ్మేరుకు చెందిన ప్రభాకర్ గత కొద్దికాలంగా కొవ్వూరులో నివాసం ఏర్పరుసుకుని కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇంటివద్ద వెస్టేజ్ కంపెనీ కి చెందిన సంస్థలో పనిచేస్తూ ఔట్లెట్ ను నిర్వహిస్తున్నారు. అయితే బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతం లో పని ఉందని కుటుంబ సభ్యులకు చెప్పి బయటకు వచ్చిన ఆయన దొమ్మేరు గ్రామ సమీపం లోని పంటపొలాల్లో శవమై కనిపించాడు. ఈ విషయాన్ని స్థానికులు కొవ్వూరు పోలీసులకు సమాచారం అందించడంతో కొవ్వూరు పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ నిర్వహిస్తున్నారు. డిఎస్పీ జి. దేవకుమార్ ఆధ్వర్యంలో సి ఐ లు పి. విశ్వం, విజయబాబులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రభాకర్‌ను అతి కిరాతకంగా హత్య చేయడంతో పాటు, అతని కుడి చేయి మణికట్టు వరకు హంతకులు నరికి తీసుకుని వెళ్ళిపోయారు. అతనిపై దాడి చేసిన సమయంలో చేయి అడ్డు పెట్టడంతో ఈ సంఘటన జరిగిందా లేక కావాలనే దానిని తీసుకుని వెళ్లారా అనేది పోలీసులు విచారణ చేస్తున్నారు.హత్యకు గురైన పొలంలో చేతివేళ్ల కోసం గాలిస్తున్నారు. అతికిరాతకంగా హత్య చేయడంతో, హత్య వెనుక ఆర్థిక లావాదేవీలు ఏమన్నా ఉన్నాయా, లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరిస్తున్నారు. కొవ్వూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య కుమార్తె ఉన్నారు. రెండునెలల క్రితం కుమార్తె వివాహం వైభవంగా చేశాడని, ఇంతలోనే హత్యకు గురికావడం దారుణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు విలపిస్తున్నారు. ఎప్పుడు ప్రశాంత వాతావరణం ఉండే ఈ ప్రాంతంలో దారుణ హత్య జరగడం కలకలం రేపుతుంది.

# తప్పిపోయిన మైనర్ బాలిక

**- 24 గంటలలో తల్లిదండ్రులకు అప్పగింత**




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** బుధవారం కనిపించకుండా పోయిన మైనర్ బాలికను 24 గంటలలో వెతికి వారి తల్లిదండ్రులకు అప్పగించారు ఆత్రేయపురం పోలీసులు. ర్యాలీ గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఇంటి నుండి చెప్పకుండా బయలుదేరి ఎక్కడికో వెళ్లిపోయినది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎస్.రాము కేసు నమోదు చేసి, వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ డి కృష్ణారావు ఆదేశాల మేరకు, కొత్తపేట డిఎస్పీ మురళీమోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ రావు, ఎస్ఐ కలసి బాలిక కొరకు టీంను ఏర్పాటు చేసి, బాలికను వెతికి పట్టుకొని, పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎస్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన మ్యాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతం



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని సొంత మార్కెట్ ఆవరణలో జరిగిన ఎస్‌డిఆర్ఎఫ్ కార్యక్రమం గురువారం విజయవంతం అయింది. ముంపు మండలాల్లో ముందస్తు చర్యలో భాగంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదల్లో సహాయ సహకారాలు అందించేందుకుగాను అన్ని శాఖల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. ముంపు జరిగిన ప్రాంతాల్లో ముందస్తుగా మెడికల్ సదుపాయం, ఆహార పదార్థాల తరలింపు, ప్రవాహంలో కొట్టుకుపోయే వారిని కాపాడే ప్రయత్నంలో భాగంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం వారు నిర్వహించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఐసిడిఎస్ సంస్థ ద్వారా గర్భిణీలకు చిన్న పిల్లలకు పోషకాహారం అందించే విధానం, వరదల్లో అధికంగా త్రాగు నీరు కలుషితమైన నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్‌డబ్ల్యుఎస్ వారి సూచనలు, ముంపుకు గురైన విద్యుత్తు స్తంభాలు వాటి ద్వారా ప్రజలకు అపాయం కలగకుండా సమాచారం అధికారులకు చేరావేసేలా ప్రజల నుండి సమాచారం కొరకు ఏపీ డిసిఎల్ సంస్థ వారు ఏర్పాటు చేసిన సమాచార కేంద్రం తదితర సహాయక చర్యల ప్రదర్శన స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీవో జగన్నాథరావు, తాసిల్దార్ చిరంజీవి, ఆర్టీవో చెన్నారావు, ఎటపాక తాసిల్దార్ సుబ్బారావు, చింతూరు సిఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ రమేష్, డిఎం అండ్ హెచ్ఓ పుల్లయ్య, సూపరిడెంట్ కోటిరెడ్డి, కే.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య పూర్వ విద్యార్థి సంపూర్ణ భారతదేశ పాదయాత్ర

**– ఇప్పటి వరకు 27, రాష్ట్రాలు 5 కేంద్ర పాలిత ప్రాంతాలు పూర్తి**




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల యందు 2019-2023 విద్యా సంవత్సరంలో పెట్రోలియం టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగంలో విద్యనభ్యసించిన విద్యార్థి చి. తిలోత్తమన్ ఎస్. సంపూర్ణ భారతదేశ యాత్ర తలపెట్టి ఇప్పటివరకు 27 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలు చుట్టి వచ్చినట్లు తెలిపారు. ఆదిత్య విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తిలోత్తమన్ ఆదిత్య ప్రో. ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డిని కలుసుకుని తాను భారత దేశ యాత్ర (కాలినడకన,బై లిఫ్ట్ ) చేస్తున్న సంగతి వివరించారు. ఈ సందర్భంగా డా. సతీష్ రెడ్డి చి. తిలోత్తమన్‌ను అభినందించారు. యాత్ర విజయవంతం అవ్వాలని తను అనుకున్న లక్ష్యం నెరవేరాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డిను గౌరవ పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పత్రికా విలేకరులతో తిలోత్తమన్ మాట్లాడుతూ ది. 11-11-2024 న కుంభకోణం తమిళనాడులో తన యాత్ర ప్రారంభించినట్లు తిలోత్తమన్ తెలిపారు. ఇది పూర్తిగా నగదు రహిత ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పాదయాత్ర లేదా ఎవరైనా రహదారి వెంట వాహనదారుల సహకారంతో లిఫ్ట్ అడిగి ప్రయాణించడం జరిగింది అని ఆయా ప్రాంతాల్లో గల గుడి,వసతి సత్రం, అన్నదాన కేంద్రాల్లో ఆహారం స్వీకరించి ప్రయాణం కొనసాగిస్తున్నట్లు వివరించారు.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని మత్తుపదార్దాల వల్ల బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవడం కుటుంబాలను ఛిద్రం చేసుకోవడం చూశానని అందుకే యువకునిగా తన యాత్ర యువతపై ఎక్కువ ప్రభావం చూపుతుందనే ఉద్దేశ్యంతో యాత్రను ప్రారంభించి 27 రాష్ట్రాలు 5 కేంద్రపాలిత ప్రాంతాలు తిరిగాను అని పాండిచ్చేరి,తమిళనాడు పూర్తి చేసి కుంభకోణంలో యాత్ర ఏప్రిల్ నెలాఖరున పూర్తి చేస్తానని తెలిపారు. తాను ఈ యాత్ర ద్వారా భగవంతుడు ఒక్కడే ఆయా ప్రాంతాలు మతాలు ఆచారాలు ప్రాతిపదికన ప్రజలు వివిధ రూపాలలో వివిధ మార్గాలలో భగవంతుని పూజిస్తున్నారని తెలుసుకున్నానని అన్నారు. ప్రతి ఒక్కరికి కుటుంబం ముఖ్యం అనే భావన తనకు కలిగిందని మంచి సంస్థలో ఉద్యోగం సంపాదించి తన తల్లిదండ్రులను సేవించుకోవడం తన కర్తవ్యం అని అన్నారు. తన పాదయాత్రలో వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలను భాషలను వ్యక్తుల అభిరుచులను తెలుసుకున్నానని త్వరలోనే సంపూర్ణ భారతదేశ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేస్తాననే సంపూర్ణ విశ్వాసం ఉందని ప్రతీ చోట ప్రజల ఆదరణ బాగుంది అని తెలిపారు. ఈ సందర్భంగా తిలోత్తమన్‌కు ఆదిత్య డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్,ప్రో. వైస్ ఛాన్సలర్ డా. ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డా.జి.రాజేష్,అసోసియేట్ డీన్. డా.ఆర్.గిరిప్రసాద్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

# ఉప సర్పంచ్‌గా మేడిది వీరఘువమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక

**– పీ.వేమవరంలో తెలుగుదేశం విజయం**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మండలం పీ.వేమవరం గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్‌గా 7వార్డు మెంబర్ మేడిది వీరఘువమ్మ ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. 11 మంది గ్రామవార్డు సభ్యులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈమేరకు ఎన్నికల ప్రీసైడింగ్ అధికారి మేడపాటి సత్యనారాయణ రెడ్డి ఎన్నిక ధృవ పత్రాన్ని అందజేశారు.

నూతనంగా ఉప సర్పంచ్ గా ఎన్నికైన వీర రాఘవమ్మను, తదితర వార్డు మెంబర్లను పి వేమవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముసిరెడ్డి శ్రీరాములు,రాంబాబు మాట్లాడుతూ మేడిది వీరరఘువమ్మ ప్రభాకర్ పార్టీలో చేరినప్పటి నుండి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప గెలుపుకోసం తన వంతు కృషి చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారని అని కొనియాడారు. ఉపసర్పంచ్ గెలుపునకు వార్డు మెంబర్లు అయిన మాగాపు కామేశ్వరరావు, మేడిదికాంతం, ముసిరెడ్డి రాంబాబు, శ్రీపతి కాశీ విశ్వనాథం, మేడది వీర రాఘవమ్మ,అత్తిలి బాల సూర్యనారాయణ , మిగిలిన వార్డ్ మెంబర్లు కూడా తమ మద్దతు తెలిపారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో



జరిగేలా పెద్దాపుర డి.ఎస్.పి శ్రీహరి రాజు పర్యవేక్షణలో సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్ ఎస్ఐ మూర్తి మరియు, సిబ్బందితో భద్రత ఏర్పాట్లు పట్టిష్టంగా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేడిది గణేష్,కొండపల్లి రాంబాబు, మేడిది నాగ బాబు, బీజేపీ నాయకులు శ్రీపతి సుబ్బారావు , తెలుగుదేశం పార్టీ శ్రీపతి గోవిందు , శ్రీపతి అప్పారావు,మేడిది తమ్మి రాజు,బుజ్జి,దొర, రాజు తదితర తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి

**– బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ప్రసన్నశ్రీ, కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వి**




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో ఈ నెల 4వ తేదీన జరుగుతున్న ఆర్ట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. గురువారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కి ఏపీ సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వి హాజరై వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఈ నెల 4వ తేదీన అమరావతి చిత్రకళ వీధి పేరుతో ఆంధ్రస్ మోస్ట్ వైబ్రెంట్ ఆర్ట్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ హాజరవుతారని విశ్వవిద్యాలయం తరుపున వీసీ హాజరు కావాలని ఆహ్వానం పలికారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల తరపున విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలనికోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వీసీ మాట్లాడుతూ సృజనాత్మకతను వెలికితీయడానికి సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్, సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో నిర్వహించడం హర్షనీయమన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్‌లో విశ్వవిద్యాలయం మరియు కళాశాలల విద్యార్థులకు ఆర్ట్ ఎగ్జిబిషన్ లో ఉచితంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయం తరపున ఆర్ట్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విద్యార్థులు పి.ఆర్.వో ఆనంద్ ను సంప్రదించాలన్నారు. మన ప్రాంతంలో జరిగే ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని వీసీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆచార్య కె.రమణేశ్వరి, డా.రాజరాజేశ్వరి దేవి, పి.ఆర్.వో. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాండ్రకోట శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలు ఈ నెల 28 నుంచి, మే11 వరకు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి ఆర్.సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ ఎంపి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు పాల్గొననున్నారని ఆమె తెలిపారు. 28వ తేది రాత్రి 9 గంటలకు జాగరణ, గరగలు, డప్పులు, కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అమ్మవారిని భక్తులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆర్టీసి ప్రత్యేక బస్ సర్వీస్‌లు నడుపుతుందని, అలాగే దేవదాయ శాఖ, రెవెన్యూశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెద్దాపురం ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారని, 30న ఉగాది పండుగ పురస్కరించుకుని సాంప్రదాయబద్ధంగా అమ్మవారి ఆలయ ద్వారాలు తెరువబడవని, ఇఓ ఆర్.సౌజన్య తెలిపారు. దేవస్థాన సూపరింటెండెంట్ కామరాజు,సిబ్బందిమోహన్,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌గా మారుతీ ప్రమాణ స్వీకారం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** కొత్తపేట గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడుగా కొనసాగుతున్న స్థానిక పాత రామాలయం వీధికి చెందిన వీళ్ల మారుతి ప్రసాద్ ఉప సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేశారు.ఆయన ప్రజా సేవలో నిరంతర అందుబాటులో ఉంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.తెదేపా పార్టీ కార్యక్రమాల్లో తనదైనశైలిలో చురుకుగా పాల్గొంటూ రాజకీయంగా ఎదిగారు.స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు గుర్తించి ప్రజలకు,పార్టీ కి సేవలు చేసే మనస్తత్వం కలిగిన వాడని గురువారం ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ స్థాయికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే బండారు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతతో నా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే, స్థానిక నేతలు మారుతిని అభినందించారు.

## ప్రవీణ్ మృతిపై కొవ్వొత్తుల ర్యాలీ

**– అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి**

**– క్రైస్తవులకు రక్షణ కల్పించాలి**




**కొత్తపేట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రైస్తవ ప్రబోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటపై విచారణ జరపాలని కొత్తపేట మండల పాస్టర్లు డిమాండ్ చేశారు.ఆయన మృతికి సంతాపంగా సి.డబ్ల్యూ. ఎస్,ఇవాంజికల్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కొత్తపేట మండలం పాస్టర్స్,క్రైస్తవులు సుమారు 300 మందితో శాంతియూత ర్యాలీ చేపట్టారు.స్థానిక కమ్మిరెడ్డి పాలెం నుండి పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తుల నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రవీణ్ మృతి పై అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నిజాల్ని వెలికి తీసి న్యాయం చేయాలని కోరారు.క్రైస్తవులపై,ప్రార్థన మందిరాలపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం స్పందించి రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిషప్ అడపా ప్రసాద్,బిషప్ జి.అబేద్నెగో,బిషప్ చిరంజీవి రాజు,ఎమ్.వడ్డీయ్య స్పర్జన్,పాస్టర్ రాబార్ట్ పల్లవ్,రెవ.విజయ్ కుమార్,సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

